జలమయం


ఆమదాలవలస: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో చేరిన వర్షం నీరు


పాతపట్నం: సీది వద్ద ఉధృతంగా పారుతున్న మహేంద్రతనయ


సారవకోట: కేకవలస సమీపంలో చెరువు చప్టా నుంచి ప్రవహిస్తున్న నీరు


నరసన్నపేట: గొట్టిపల్లి ఫ్లై ఓవర్ వద్ద అధికంగా చేరిన నీరు


ఆమదాలవలస: శ్రీహరిపురం గ్రామంలోకి చేరిన వరదనీరు

బంగాళాఖాతంలో వాయుగుండం ప్రభావంతో శని, ఆదివారాల్లో కురిసిన వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. తంపర భూముల్లో వరదనీరు చేరింది. గెడ్డలు, చెరువులు, పొలాలు వర్షం నీటితో నిండాయి. పలుచోట్ల రోడ్లపై నీరు ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మరో రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు గ్రామాల్లో పర్యటించి ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఒడిశాలో వర్షాలు అధికంగా కురుస్తున్నందున వంశధార, నాగావళి, మహేంద్రతనయ నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.

- సాక్షి నెట్‌వర్క్


జలుమూరు: కొమనాపల్లి వద్ద వంశధార ప్రవాహాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ లక్ష్మీనారాయణ


సారవకోట: నౌవతళ సమీపంలో నీటమునిగిన తంపర భూములు


పోలాకి: రామయ్యవలస వద్ద నీట మునిగిన తంపర భూములు


బూర్జ: నారాయణపురం ఆనకట్ట వద్ద ప్రవహిస్తున్న వరద నీరు


పోలాకి: నీట మునిగిన సుసరాం దుర్గ గుడి


నరసన్నపేట: శ్రీదేవీనగర్‌లో రోడ్డుపై నిలిచిన వర్షంనీరు


ఆమదాలవలస: కలివరంవద్ద నాగావళి నది గట్టును పరిశీలిస్తున్న అధికారులు


మెళియాపుట్టి: పట్టుపురం వద్ద రహదారిపై పారుతున్న ఆఫ్‌షోర్ కాలువ వరద నీరు


కొత్తూరు: పాలకొండ రోడ్డుపై నిలిచిన వర్షం నీరు


నరసన్నపేట: దాసరివానిపేట వద్ద రైల్వే అండర్ పాసేజ్ కింద నిలిచిన నీరు


పొందూరు: మొదలవలస వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న రెల్లిగెడ్డ


కొత్తూరు: వర్షానికి చిత్తడిగా మారిన కొత్తూరు ఆర్టీసీ కాంప్లెక్స్



నరసన్నపేట: టౌన్ సెంట్రల్ బ్యాంక్ పక్కన నిలిచిన వర్షం నీరు

క్లుప్తంగా

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

పాతపట్నం: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని పాతపట్నం మీడియా సంఘం అధ్యక్షుడు రావాడ అశోక్ కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక నీలమణిదుర్గ ఆలయం ఆవరణలో ఆదివారం పాతపట్నం మీడియా సంఘం ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆలయ గుమస్తా సుదర్శనరావు, మీడియా సంఘం సభ్యులు కట్టా మోహన్, సంతోష్ కుమార్ పట్నాయక్, గుడిమెట్ల శ్రీను, మణికంఠ, గోపీ పట్నాయక్, బి.సుధాకర్, కె.శ్రీను, రమేష్, గోవింద్, అనిల్, సింహాచలం, గొబ్బల శ్రీను పాల్గొన్నారు.

చెత్త తొలగింపు


పొన్నులగెడ్డలో జేసీబీతో చెత్తను తొలగిస్తున్న దృశ్యం

పొందూరు: మండల కేంద్రంలోని రాపాక కూడలికి సమీపంలో ఎరుకుల కాలనీకి ఆనుకుని ఉన్న పొన్నుల గెడ్డలో ఆదివారం చెత్తను తొలగించే కార్యక్రమాన్ని పంచాయతీ ఈఓ మోహన్‌బాబు జేసీబీతో చేపట్టారు. సీతారామ కోనేరు చుట్టూ ఉన్న ఎరుకుల కాలనీ వాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెంటనే అధికారులు స్పందించారు. పొన్నులగెడ్డ నుంచి బయటకు వెళ్లకుండా చెత్త పేరుకుపోయింది. కోనేరులో నీటిమట్టం పెరిగిపోవడంతో భయానికి గురైన కాలనీ వాసులు ఇచ్చిన ఫిర్యాదుతో గెడ్డను శుభ్రం చేయించారు. వరద నీరు బయటకు పోయేలా చేశారు. ఈ పనులను మండల ప్రత్యేకాధికారి నగేష్, టీడీపీ నాయకులు పర్యవేక్షించారు.

మేము సైతం..


విరాళాలు సేకరిస్తున్న చిన్నారి

పొందూరు: రాష్ట్రంలోని వరద బాధితులకు ఆదుకునేందుకు స్థానిక భాష్యం స్కూల్ విద్యార్థులు ఓ అడుగు ముందుకేశారు. పాఠశాల యాజమాన్యం ఇచ్చిన పిలుపుమేరకు విద్యార్థులు స్థానిక, పరిసర గ్రామాల్లో విరాళాలు సేకరిస్తున్నారు. ప్రజలు కూడా స్వచ్ఛందంగా డబ్బులు అందజేస్తున్నారు.

అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూన రవికుమార్

బూర్జ: అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవి కుమార్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఆదివారం ఎంపీపీ కర్నేన దీప ఆధ్వర్యంలో సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అధికారులు సమావేశానికి వచ్చినప్పుడు పూర్తి సమాచారంతో హాజరుకావాలన్నారు. ఇన్‌చార్జి ఎంపీడీఓ యు.శ్రీనివాసరావు, ఈఓపీఆర్డీ పి.విజయలక్ష్మి సచివాలయాలను పరిశీలించి సిబ్బంది సమయపాలన, రికార్డుల నిర్వహణ, విధి నిర్వహణపై ఆరా తీయాలన్నారు. శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. ఏఓ ఎస్.శ్రీనివాసరావు మాట్లాడుతున్నప్పుడు ప్రజాప్రతినిధులు కలుగ జేసికుని రైతులకు పూర్తి స్థాయిలో ఎరువులు అందజేయ లేదన్నారు. దీనిపై ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులుకు ఎరువులు కొరత లేకుండా పూర్తిస్థాయిలో అందే విధంగా కృషి చేయాలన్నారు. పశువైద్యాధికారి ఎం.జోత్స్న మాట్లాడుతుండగా పశువులకు సంబంధించిన డేటా పూర్తి స్థాయిలో తయారు చేసి నివేదిక పంచించాలన్నారు. జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణమూర్తి నాయుడు, తహసీల్దార్ జె.ఈశ్వరమ్మ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సంతపాట విడుదల


సీడీని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, తదితరులు

సారవకోట: శ్రీకాకుళం సంతపాటను యూట్యూబ్‌కు సారవకోట ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు, బార్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షుడు, ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక అధ్యక్షుడు బెజ్జిపురపు ఫల్గుణరావు శ్రీకాకుళం నగరంలోని ఓ హోటల్ ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాకు చెందిన ఔత్సాహిక యువకులంతా కలిసి జిల్లాలోని కొన్ని ప్రాంతాలను.. వాటి గొప్పదనాన్ని తెలియచేస్తూ జానపద పాటను అద్భుతంగా రచించి దానికి నృత్యం చేసి ఎంతో ఆనందంగా, అద్భుతమైన లోకేషన్లలో తెరకెక్కించారని చెప్పారు. పాటకు నిర్మాతగా వ్యవహరించిన ఇప్పిలి రామ్మోహన్‌రావు, నూకయ్య, డింపుల్ అమ్ము ఈ పాటకు నటించారు. స్వరకల్పన చేసి దర్శకత్వం శంకర్ లోకొండ, డ్యాన్సు కొరియోగ్రాఫర్ జోష్ శివ మాస్టర్, 'కంబాల రవిరాజ్ పాల్గొన్నారు.

జాగ్రత్తలు తీసుకోవాలి


కమిటీ సభ్యులకు సూచనలిస్తున్న రెవెన్యూ సిబ్బంది

హిరమండలం: ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి నవరాత్రి పండగ నిర్వహించుకోవాలని తహసీల్దార్ బి.వెంకటరమణ కోరారు. మండలంలోని 23 గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్దకు ఆదివారం రెవెన్యూ సిబ్బంది వెళ్లి పరిశీలించారు. ఉత్సవ కమిటీ సభ్యులలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అల్పపీడనం కారణంగా కురుస్తున్న వర్షాలకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా అప్రమత్తం చేశారు. ఊరేగింపు సమయాల్లో విద్యుత్ ప్రమాదాలు, నిమజ్జనం సమయంలో నీటి ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు

పొందూరు ఈఓగా మోహన్‌బాబు

పొందూరు: స్థానిక మేజర్ పంచాయతీ కార్యనిర్వాహక అధికారి(ఈఓ)గా కె.మోహన్‌బాబు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. మందస ఈఓగా పనిచేస్తున్న మోహన్‌బాబు డిప్యూటేషన్‌పై పొందూరు ఈఓగా విధుల్లో చేరారు. పొందూరు ఇన్‌చార్జి ఈఓగా పనిచేస్తున్న ఎస్.రమేష్ తిరిగి కొంచాడ పంచాయతీ కార్యదర్శిగా వెళ్లారు.

తీరప్రాంతాల్లో అప్రమత్తం


సరుబుజ్జిలి: పురుషోత్తపురం వద్ద వంశధార తీరప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఈఓపీఆర్డీ

సరుబుజ్జిలి: తుఫాన్ ప్రభావం తీవ్రత అధికంగా ఉన్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈఓపీఆర్డీ ఆనందరావు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తీరప్రాంతాలైన పురుషోత్తపురం, అలమాజీపేట, తెలికిపెంట, పాతపాడు, అగ్రహారం, పెద్దసవలాపురం, యరగాం, పెదమాలపేట గ్రామాల్లో ఆదివారం పర్యటించారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకురావద్దని, పశువులను సురక్షిత ప్రదేశాల్లో ఉంచాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి బుడుమూరు అప్పలనాయుడు పాల్గొన్నారు.

అన్ని శాఖల ఉద్యోగులు అందుబాటులో ఉండాలి

ఎల్.ఎన్.పేట: తుఫాన్ కారణంగా వర్షం కురుస్తున్నందున అన్ని శాఖల ఉద్యోగులు వారికి కేటాయించిన గ్రామాలతోపాటు మండల కేంద్రానికి అందుబాటులో ఉండాలని ఎంపీడీఓ ఆర్.కాశీప్రసాద్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆదివారం పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ ఉద్యోగులు, వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో పారిశుధ్య సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు అత్యవసరంగా అవసరమయ్యే మందులు అందుబాటులో ఉంచాలని వైద్య సిబ్బందికి సూచించారు. నిత్యావసర సరుకులు, గ్యాస్ వంటివి ప్రతీ కుటుంబం సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వంశధార నదీతీర గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఈఓపీఆర్డీ ఐ.పద్మజ ఉన్నారు.

కంట్రోల్ రూమ్ ఏర్పాటు

పాతపట్నం: మహేంద్రతనయ నదీ తీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ ఎస్.కిరణ్‌కుమార్ ఆదివారం తెలిపారు. మండలంలోని చంగుడి, సరాలి, కాపుగోపాలపురం, హరిజన గొపాలపురం గ్రామాల ప్రజలతో పాటు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

పాడైపోయిన ఇళ్లల్లో ఎవరూ ఉండొద్దన్నారు. రెవెన్యూ సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని, ఈ నెల 10వ తేదీ వరకు తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ అందుబాటులో ఉంటుందన్నారు.

జై.. జై.. గణేశా..


పోలాకి: మబగాంలో వినాయకున్ని పూజిస్తున్న నరసన్నపేట మాజీ ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

గణపతి నవరాత్రి ఉత్సవాలు శనివారం నుంచి వైభవంగా ప్రారంభమయ్యాయి. ఊరూరా లంబోదరుడు కొలుదీరాడు. ఉత్సవ కమిటీలు మండపాలను పోటాపోటీగా ఏర్పాటు చేసి పెద్ద, పెద్ద విగ్రహాలను ప్రతిష్టించారు. పర్యావరణ ప్రేమికులు మట్టి విగ్రహాల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇచ్చారు. విద్యుత్ దీపాలతో మండపాలు కళకళలాడుతున్నాయి. ఇళ్లల్లో కూడా పార్వతీ తనయుడి పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శని, ఆదివారాల్లో కురిసిన వర్షాలతో ఉత్సవ సందడి అంతగా కనిపించలేదు.

–సాక్షి నెట్‌వర్క్


హిరమండలం: చిన్నకోరాడ జంక్షన్‌లో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుడు


సరుబుజ్జిలి: పురుషోత్తపురంలో యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడు


ఎల్.ఎన్.పేట: శ్యామలాపురం వంశధార పునరావాస కాలనీలో గణపతి విగ్రహం


పాతపట్నం: దువ్వారివీధిలోని ఆలయంలో ఏర్పాటు చేసిన వినాయకుడు


పాతపట్నం: నీలమణిదుర్గ ఆలయం వద్ద విద్యుత్ కాంతుల్లో వినాయకుడు


కొత్తూరు: చోడవపు వీధిలో శివపార్వతిలు చుట్టూ ప్రదక్షిణ చేస్తున్న కుమారస్వామి, వినాయకుడు


జలుమూరు: సాక్షి గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అర్చకులు


మెళియాపుట్టి: గొప్పిలిలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం


నరసన్నపేట: నడగాంలో పూజలు అందుకుటున్న వినాయకుడు


సారవకోట: చీడిపూడిలో నాగశేషుపై ఉన్న వినాయక విగ్రహం

అధికారులు అందుబాటులో ఉండాలి


నివగాం బ్రిడ్జి వద్ద వంశధార నది వరద ప్రవాహాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ సుదర్శన్ దొర

కొత్తూరు: తుఫాన్ కారణంగా మండలంలో వర్షాలు కుస్తున్నందున అన్ని శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని టెక్కలి ఆర్డీఓ సుదర్శన్ దొర ఆదేశించారు. మండలంలోని నివగాం బ్రిడ్జి వద్ద వంశధార నది వరద ప్రవాహాన్ని ఆదివారం పరిశీలించారు. నదీ తీర ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని డీటీ సత్యనారాయణకు ఆదేశించారు. వీఆర్వోలకు కేటాయించిన గ్రామాల్లో బస చేయాలన్నారు. వర్షం, వరద ఉధృతిని అధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలన్నారు. వినాయక విగ్రహాల నిమజ్జన నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఆర్ఐలు లక్ష్మణరావు, గిరీష్ కుమార్ పట్నాయక్, వీఆర్వోలు రాజగోపాలరావు, నారాయణరావు, సత్యనారాయణ ఉన్నారు.

నదీతీర గ్రామాల పరిశీలన


బుచ్చిపేట-చేనులవలసల మధ్య ఉన్న గెడ్డ వద్ద స్థానికులతో మాట్లాడుతున్న తహసీల్దార్, ఎంపీడీఓ

నరసన్నపేట: మండలంలో వంశధార నదీ తీర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నరసన్నపేట తహసీల్దార్ సత్యనారాయణ సూచించారు. మండలం నదీ తీర గ్రామాల్లో ఆదివారం పర్యటించారు. వంశధార నదిలో నీటి ఉధృతి పెరగవచ్చని, నదిలో ఎవరూ దిగవద్దని సూచించారు. పూరిళ్లల్లో ఉండవద్దన్నారు. రాత్రి సమయాల్లో వీఆర్వోలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అన్ని గ్రామాల్లోనూ ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, అత్యవసర సమయాల్లో ఫోన్ చేయవచ్చన్నారు. ఎంపీడీఓ మధుసూదనరావు ఉన్నారు.

కూలిన మిల్లు ప్రహరీ

నరసన్నపేట: మండలంలో అధికంగా కురుస్తున్న వర్షాలకు గుండవల్లిపేటకు చెందిన సంపత్‌సాయి అగ్రో ఫుడ్ మిల్లుకు చెందిన ప్రహరీ కూలింది. ప్రహరీకి ఆనుకొని ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కూడా నేలకొరిగింది. వైర్లు తెగిపోయయని మిల్లు యజమాని పంచిరెడ్డి జగ్గన్న తెలిపారు. రూ.10 లక్షల వరకు ఆస్తి నష్టం ఉంటుందన్నారు.


కూలిన ప్రహరీ, ట్రాన్స్‌ఫార్మర్